క్లుప్తంగా

శ్రీరంగనాథుడికి ధనుర్మాస పూజలు

మద్దికెర : పెరవలి గ్రామంలో కొలువైన శ్రీరంగనాథ స్వామి వా రికి శనివారం ధనుర్మా సం పురస్కరించుకొని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవలు, బిందెసేవ, అభిషేకం, నైవేద్యం సమర్పించి నిత్య పూజలతో పాటు విశేష పూజలు చేపట్టారు.

ప్రత్యేక పూజలు

ఆస్పరి: హలిగేర గ్రామ సమీపంలోని కొండల్లో వెలసిన కూర్మనారాయణస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి గంగ పూజ, మంగళహారతులు పట్టారు.

రెగ్యులర్ జడ్జిని నియమించండి



హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ కె.మన్మథరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

పత్తికొండ(తుగ్గలి) : పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టుకు రెగ్యులర్ జడ్జిని నియమించాలని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి కోరారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ కె మన్మథరావు, జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి కబర్థిని పత్తికొండ బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం కర్నూలులో మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ఉపాధ్యక్షుడు రవికుమార్, సహాయ కార్యదర్శి వాసుదేవ నాయుడు, ఏజీపీ నరసింహయ్య, న్యాయవాదులు బాలబాషా, అశోక్ కుమార్ హైకోర్టు జడ్జిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రక్తదానం



రామళ్లకోటలో రక్తదానం చేస్తున్న దృశ్యం

వెల్దుర్తి(కృష్ణగిరి): ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తే ప్రాణాలు కాపాడిన వారవుతారని వైఎస్సార్ సీపీ నాయకుడు మాధవస్వామి అన్నారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలోని యువకులు ఖాసీంబాషా, మిట్టమీది హఫీజ్, దుగ్గి శరవయ్య, ఏపూరి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామంలోని యువకులు 30 మంది రక్తదానం చేశారు. కర్నూలు కేర్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ అల్తాఫ్ శిబిరాన్ని పర్యవేక్షించారు.

మిరప పంట పరిశీలన



ఏరూరులో మిరప పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు

చిప్పగిరి: ఏరూరు,దేగులహాల్ తదితర గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. అధిక దిగుబడులు సాధించడానికి రైతులకు పలు సూచనలు చేశారు. బనవాసి శాస్త్రవేత్తలు రాఘవేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ ఇందిర, ఏఒ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: మిరపలో నల్ల తామర,బూడిద తెగులు, కాయకుళ్లు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేవీకే బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర చౌదరి, ఉద్యాన అధికారిణి ఇందిర రైతులకు సూచించారు. శనివారం మండలంలోని కురుకుంద గ్రామంలో మిరప పంటకు సోకిన బూడిద తెగులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. మిరప పంటకు కాయకుళ్లు తెగులు సోకినట్లయితే ఒక మిల్లీ లీటర్ ఫ్లూపైరమ్,ట్రిఫాక్సీస్ట్రోబిన్ 0.2 మిల్లీ లీటర్ ద్రావణాన్ని ఒక లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలని చెప్పారు.

సీసీ రోడ్ల నిర్మాణాల పరిశీలన

కృష్ణగిరి: మండల కేంద్రంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పీఆర్ ఏఈ జాకీర్ హుసేన్ శనివారం పరిశీలించారు. దామోదర్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ చంద్ర ఉన్నారు.

మెనూ లేని 'మధ్యాహ్నం'



రామదుర్గంలో విద్యార్థులకు అన్నం, టమాట కూర వడ్డించిన దృశ్యం

చిప్పగిరి: అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్వహకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదు. మండలంలోని రామదుర్గం జెడ్పీహెచ్ హైస్కూల్‌లో శనివారం మెనూ ప్రకారం ఆకు కూర అన్నం, పప్పుచారు, తీపి పొంగళ్ అందించాల్సి ఉండగా తెల్ల అన్నం, టమాట కూర, తీపి పొంగల్‌తో సరిపెట్టారు. టమాట ధర తగ్గడంతో తరచూ ఇదే కూర వండుతున్నారని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో మొత్తం 350 విద్యార్థులున్నారు. హెచ్ఎం మాట్లాడుతూ..మెనూ పాటిస్తున్నామని చెప్పడం విమర్శలకు తావిచ్చింది.



ఆలూరు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



హొళగుందలో వైఎస్సార్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పేదల పెన్నిధి వైఎస్ జగన్

- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి
- ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు
- ఆలూరులో భారీ ర్యాలీ, రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ



ఆలూరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విరూపాక్షి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆలూరు/ఆలూరు రూరల్: తన పాలనలో పేదల సంక్షేమానికి విశేష కృషి చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పెన్నిధిగా ఖ్యాతి గాంచారని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి కొనియాడారు. శనివారం ఆలూరులో మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి గుంతకల్లు చెక్‌పోస్టు నుంచి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా వైఎస్సార్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మంది రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి వైఎస్ జగన్ కృషి చేశారన్నారు. అధికారం కోసం కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరుతో అమలుకాని హామీలిచ్చి ప్రజలకు మోసం చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శశికళా కృష్ణ మోహన్, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు రామాంజనేయులు, సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, శేషప్ప, జనార్ధన్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిన్న ఈరన్న దేవనకొండ జెడ్పీటీసీ రామకృష్ణ, ఎమ్మెల్యే తనయుడు చంద్రశేఖర్, సోదరులు వెంకటేశ్వర్లు, శ్రీరాములు మండల కన్వీనర్లు మారయ్య, పెద్దయ్య, షఫీవుల్లా, శ్రీనివాసులు ఆలూరు కో-కన్వనర్ వీరేష్, ఎంపీటీసీ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీలు రాంగోపాల్, భాస్కర్, నాగేంద్ర, నాయకులు లక్ష్మీరెడ్డి, నెట్టప్ప, రంగన్న, సోమశేఖర్, అంజినేయ, సోమేశ్వర్ రెడ్డి, వెంటేశులు, ఎల్లప్ప, శ్రీధర్ రెడ్డి, వీరభద్రా రెడ్డి, ఈరన్న, ఓబులేసు, రామాంజనేయులు, గోవర్ధన్,గిరి,దర్గయ్య, శేఖర్, శివన్న,మల్లికార్జున,రాజు,జె వీరేష్,వరుణ్, బాబు,తిక్కస్వామి పాల్గొన్నారు.

హొళగుందలో..

మండల కేంద్రం హొళగుందలో మండల కన్వీనర్ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్, అర్ధగేరి సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, కో-కన్వీనర్ మల్లికార్జున, సీనియర్ నాయకులు పరుశురాం, గంగాధర్, కృష్ణ, గోపాల్,సుంకన్న, దిబ్బలింగ, బసవరాజు తదితరుల ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

ఎల్లార్తిలో..

హొళగుంద మండలం, ఎల్లార్తి గ్రామంలోని షేక్షావలి దర్గాలో గ్రామ నాయకుడు ఎస్‌కే గిరి అన్నదానం చేశారు. మండల కన్వీనర్ షఫీవుల్లా నాయకుడు దర్గన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నాయకులు హసన్ రాజా, విరాట్,సద్దాం, శంక్రి,ఈరన్న, మల్లి రామకృష్ణ పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే విరూపాక్షి



ఎల్లార్తిలో షేక్షావలి దర్గాలో భక్తులకు అన్నదానం

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం

- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి
- ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగనన్న జన్మదిన వేడుకలు



వెల్దుర్తిలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి(కృష్ణగిరి): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగనన్న ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేసి, ఆయా వర్గాల అభివృద్ధికి కృషి చేశారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కొనియాడారు. శనివారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వెల్దుర్తిలోని వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయంలో కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానిక సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ వెల్దుర్తికి కృష్ణగిరి రిజర్వాయర్ నుంచి తాగునీరు అందించామని గుర్తు చేశారు. కృష్ణగిరి మండలంలోని ఆలంకొండ సమీపంలో 77 చెరువులకు నీరు మళ్లించే పథకాన్ని గతేడాది స్వయంగా జగనన్నే ప్రారంభించారని, నేడు మాత్రం చెరువులకు చుక్క నీరు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. రెండు మండలాల ఎంపీపీలు డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, రంగన్న, జెడ్పీటీసీ సుంకన్న, మండల కన్వీనర్లు బొమ్మన రవిరెడ్డి, ఆర్‌బీ వెంకటరాముడు, సర్పంచ్ ముత్యాల శైలజ, ఎంపీటీసీ చిట్టెమ్మ, నాయకులు శ్రీరాంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నర్సింగ్ ఆశోక్‌కుమార్‌రెడ్డి, మాధవరావు, బాలు, జయరామిరెడ్డి, రంగనాయకులు, నాగార్జునరెడ్డి, ఎర్ర కృష్ణారెడ్డి, సీతారాముడు, కేశవయ్య, ప్రహ్లాద, మల్లికార్జున, ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రుడు, శ్రీనివాసులు, బాలకృష్ణ, పాల్గొన్నారు. అలాగే.. కృష్ణగిరి మండలంలోని కోయిలకొండ గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాదులు, ప్రసాద్, నాగేష్, బాలమద్ది, దాస్, మాదన్న తదితరులు పాల్గొన్నారు.



కోయిలకొండలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మద్దికెరలో..

మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ అనిత, మాజీ సర్పంచ్‌లు వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయులు, కృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు రామకృష్ణ, మల్లికార్జున, ఆంజినేయులు, శ్రీనివాసులు, పక్కీరప్ప,, కృష్ణ, భద్రయ్య పాల్గొన్నారు.

తుగ్గలి : వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను తుగ్గలిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సుధాకరరెడ్డి, శేఖర్, ఎంపీటీసీ సభ్యుడు రాజు, మాజీ సర్పంచ్ శాంతమ్మ పాల్గొన్నారు. అలాగే బొందిమడుగులో మునిరెడ్డి, ఈశ్వరరెడ్డి, ఎంపీటీసీ సుంకన్నతో కలిసి కేక్ కట్ చేశారు. ఎద్దులదొడ్డిలో స్థానిక నాయకులు సంబరాలు చేసుకున్నారు.

పత్తికొండలో.. : కంగాటి శ్రీదేవి స్వగృహంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంపీపీ నారాయణదాసు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, మండల కన్వీనర్ కారం నాగరాజు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కరనాయక్, సర్పంచ్‌లు శ్రీరాములు, ఆంజనేయులు నాగరాజు, రెహమాన్, ఎంపీటీసీ గణపతి కేక్‌కట్ చేశారు.



తుగ్గలిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



పత్తికొండ శారద వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులు

పత్తికొండ వృద్ధాశ్రమంలో..

పోచిమిరెడ్డి మురళీధరరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని శారద వృద్ధాశ్రమంలో ఎంపీటీసీ అనిత, నాయకులు చక్రాల్ల లక్ష్మికాంత రెడ్డి, పులికొండ, నాగరాజు, పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులు కేక్‌కట్ చేసి వృద్ధులకు అన్నదానం చేశారు.



వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న నాగరత్నమ్మ

నాగరత్నమ్మ ఆధ్వర్యంలో..

మాజీ ఎంపీపీ ఎస్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో హోసూరు రోడ్డులోని వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వృద్ధులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కొమ్ము దీపిక, సోమశేఖర్, చంద్రశేఖరెడ్డి, పల్లె ప్రతాపరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



తుగ్గలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వెల్దుర్తి సీహెచ్‌సీలో మహిళలకు బ్రెడ్డు,జ్యూస్ ప్యాకెట్ అందజేస్తున్న దృశ్యం



పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఇంటి వద్ద కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, నాయకులు



మద్దికెరలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పులిచెర్లలో జగనన్న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి

పత్తికొండ(తుగ్గలి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం స్థానిక చదువుల రామయ్య భవన్ నుంచి పార్టీ శ్రేణులతో కలిసి నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు గౌరవిస్తున్న అంబేడ్కర్‌ను అవమానించేలా మంత్రి మాట్లాడటం దారుణమన్నారు. అంబేడ్కర్‌పై దూషణలు చేసిన అమిత్‌షా తన వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. నాయకులు రామాంజనేయులు, నబిరసూల్, రాజాసాహెబ్, కారుమంచి, కారన్న, సురేంద్ర, తిమ్మయ్య, కృష్ణయ్య, సుల్తాన్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



పత్తికొండలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

సమస్యలపై నిలదీత

దేవనకొండ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ లక్ష్మిదేవి అధ్యక్షతన, ఎంపీడీఓ గౌరీదేవి ఆధ్వర్యంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు పలు సమస్యలపై గళమెత్తారు. సచివాలయ సిబ్బంది, రెవెన్యూ వ్యవస్థ, స్కూళ్లలో టీచర్లు లేకపోవడం, తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలపై సభ దృష్టికి తీసుకొచ్చారు. జిల్లెడబుడకల గ్రామంలో 8వ తరగతి వరకు ఉండగా, ఒకేఒక్క ఉపాధ్యాయుడు ఉన్నాడని, ఉపాధ్యాయులను నియమించాలని ఎంపీటీసీలు, సర్పంచులు కోరారు. ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిన నేపథ్యంలో పొజిషన్ పట్టా కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పుతున్నారని ప్రజాప్రతినిధులు ప్రస్తావించారు. సచివాలయ సిబ్బంది సచివాలయాలకు రావడంలేదని, వారిపై చర్యలు తీసుకోవాలని తెర్నెకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలో 76 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటి స్థానంలో ఉపాధ్యాయులను సర్దాలని ఎంఈఓను కోరారు. తెర్నెకల్ సచివాలయంలో ఆధార్ సేవలే చేయడంలేదని, పిల్లలకు ఆధార్ తీయాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు.

గృహాల మంజూరుకు లంచాలు ఇవ్వొద్దు

ఆలూరు రూరల్: ప్రభుత్వం మంజూరు చేసిన చేసిన గృహ నిర్మాణాల కోసం లబ్ధిదారులు నాయకులకు లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే విరూపాక్షి అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో కొందరు కూటమి నాయకులు గృహాల మంజూరు కోసం పేదల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు నేరుగా సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కిలార్కీ సేవలపై అవగాహన

ఆలూరు రూరల్: గర్భిణులు, పాలిచ్చే తల్లులకు భారత ప్రభుత్వ ప్రవేశపెట్టిన కిలార్కీ సేవ (ఉచిత ఫోన్ కాల్స్) పై ఇచ్చే సలహాలు సూచనలపై గర్భిణులకు శనివారం మొలగవల్లి పీహెచ్‌సీ వైద్యారోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ.. కిలార్కీ సేవ భారత ఆరోగ్య మిషన్ ద్వారా గర్భిణులు, చంటి బిడ్డల కోసం అందుబాటులో తీసుకువచ్చారన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి పుట్టిన బిడ్డకు ఒక సంవత్సరం పూర్తయ్యే దాకా ప్రతి వారం డాక్టర్ అనిత ఫోన్ చేసి మీకు పుట్టిన బిడ్డకు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఇస్తుందన్నారు. గర్భందాల్చిన వెంటనే మీ పరిధిలోని ఏఎన్ఎం,ఆశా వర్కర్ల వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. సూపర్‌వైజర్ చంద్రకళ ఉన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి



ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిని అభినందిస్తున్న నాయకులు

మద్దికెర : నాయకులు, కార్యకర్తలను కలుపుకొని వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రేలంపాడు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మద్దికెర గ్రామానికి చెందిన వ్యక్తిని నియమించడంతో స్థానిక నాయకులు పూలమాలలు వేసి అభినందించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన మీద నమ్మకం వుంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు. కన్వీనర్ వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పక్కీరప్ప,ఉపసర్పంచ్ ఆముదాల గోపాల్ నాయకులు కృష్ణ, రామాంజులు, గోపాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్ర, మల్లికార్జున పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

పత్తికొండ(తుగ్గలి) : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని తహసీల్దార్ రమేష్ అన్నారు. శనివారం దూదేకొండలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 12 అర్జీలు స్వీకరించారు. ఆర్ఐ శ్రీనివాసులు, సర్వేయర్ గాదిలింగప్ప, సర్పంచ్ రహిమాన్, వీఆర్వోలు భార్గవనాయుడు, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుగ్గలిలో..

తుగ్గలి మండలం జీ.ఎర్రగుడిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తహసీల్దార్ రమాదేవి హాజరై రైతులను 14 అర్జీలు స్వీకరించారు. సర్పంచ్ వరలక్ష్మి, డీటీ నాగరాజు, వీఆర్వో రంగన్న పాల్గొన్నారు.

ఆస్పరి: మండలంలోని చొక్కనహళ్లి గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆగ్రామ రైతులు భూ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ శివశంకర్ నాయక్‌కు దరఖాస్తులు అందజేశారు. వీఆర్‌ఓ మాబూసుభాన్ ఉన్నారు.

మద్దికెర : రైతుల భూసమస్యలు నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని తహసీల్దార్ హుసేన్‌సాహెబ్ అన్నారు. శనివారం మండలంలోని హంప గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సర్పంచ్ ఆంజనేయులు, వీఆర్వోలు రంగస్వామి, స్వర్ణమ్మ, సర్వేయర్ అనిల్ పాల్గొన్నారు.



మార్లమడికిలో తహసీల్దారుకు సమస్యలను వివరిస్తున్న గ్రామస్తులు

ఆలూరు రూరల్: మండలంలోని తుంబళబీడు గ్రామంలో శనివారం తహసీల్దార్ గోవింద్ సింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి 26 మంది నుంచి అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. సర్వేయర్ అరుణ జ్యోతి వీఆర్వోలు లోకవీర,మహేంద్ర,వన్నూరప్ప ఉన్నారు.

హొలగుంద: భూ సమస్యలపై విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని తహసీల్దార్ నజ్మాబాను తెలిపారు. శనివారం మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్ఐ మహేష్, మండల సర్వేయర్ మంజుభార్గవి, సర్పంచ్ మల్లికార్జున, ఎండోమెంట్ ఆఫీసర్ రవి, వీఆర్వోలు కాశీం, వీరేష్ పాల్గొన్నారు.

దేవాలయ భూములను కాపాడండి

కృష్ణగిరి: గ్రామంలోని చెన్నకేశవ, అంజనేయ, వసంత వల్లభరామస్వామి దేవస్థానాలకు సంబంధించిన భూములు ఇతర పేర్ల మీద ఉన్నాయని వాటిని తొలగించి దేవాలయాల పేర్ల మీద ఆన్‌లైన్ చేయాలని దేవదాయ ధర్మదాయ శాఖ మండల ఇన్‌చార్జ్ గుర్రెడ్డి తహసీల్దార్ చంద్రశేఖర్‌కు విన్నవించారు. మండలంలోని తొగర్చేడు గ్రామంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో మండల ప్రత్యేక అధికారి నూకరాజు, తహసీల్దార్‌కు ఆయన అర్జీ అందజేశారు. ఈ మూడు దేవాలయాల పేరున ఉన్న దాదాపు 104 ఎకరాలు ఇతర పేర్ల ఉందని వారి పేర్లు తొలగించాలని కోరారు. అలాగే వివిధ భూ సమస్యలపై 25 మంది రైతులు అర్జీలు అందజేశారు. వీఆర్వో నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హొళగుంద: గ్రామంలో ఉన్న శ్మశాన వాటికను సర్వే చేసి హద్దులు గుర్తించాలని మార్లమడికి గ్రామస్తులు తహసీల్దారు సతీష్‌ను కోరారు. శనివారం మార్లమడికిలో సర్పంచ్ యంకప్ప ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సులో 13 మంది రైతులు అర్జీలు ఇచ్చారు. ఎండోమెంట్ అధికారి నరేంద్ర, వీఆర్‌ఓ నూరంజనేయులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

పత్తికొండ(తుగ్గలి) : ఇటీవల నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. శనివారం బొందిమడుగుల కాలవ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులుతో పాటు పలువురు ఎమ్మెల్యేను పత్తికొండలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ధ్యానంతోనే ఏకాగ్రత

మద్దికెర : ధ్యానంతతోనే మానసిక ప్రశాంతత, ఏకాగ్రత సాధ్యమని ధ్యానం శిక్షకులు సుధాకర్, పక్కీరప్ప అన్నారు. శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ కేంద్రంలో ధ్యానంపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ కొండయ్య, ఎంఈఓ రంగస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

వెల్దుర్తి(కృష్ణగిరి): విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న విమర్శించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెల్దుర్తి నుంచి కృష్ణగిరి మోడల్‌స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వెల్దుర్తి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. సుధీర్‌నాయుడు, సురేంద్రయాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

పత్తికొండ(తుగ్గలి) : ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం భ్రమరాంబ, టీచర్లు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత దేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త రామానుజన్ అని కొనియాడారు.

దేవాలయ అభివృద్ధికి విరాళం

మద్దికెర : మండలంలోని పెరవలి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథస్వామి దేవాలయంలో తూర్పు రాజగోపురం నిర్మాణానికి అవసరమైన స్థలం కొనుగోలుకు పామిడికి చెందిన తొమ్మంద్ర అనిల్‌కుమార్, సురేఖ కుమారుడు రాఘవేంద్ర రూ.20,116 విరాళాన్ని కార్యనిర్వహణాధికారి వీరయ్యకు శనివారం అందజేశారు. దాతల సహకారంతో ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఈఓ తెలిపారు.